డీఎస్పీ కార్యాలయం ఎర్రబల్లికి తరలింపు

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట ఆర్ఎస్ రోడ్డులోని డీఎస్పీ కార్యాలయాన్ని రాజంపేట మండలం బోయినపల్లి సమీపంలోని ఎర్రబెల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆర్టీవో కార్యాలయం వెనుక వైపున గల హార్టికల్చర్ ఆఫీస్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లోకి మార్చడం జరిగిందని డిఎస్పి విఎన్కే చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రాజంపేట సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ప్రజలు, మీడియా వారు సహకరించవలసిందిగా కోరారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 10, డిసెంబరు, 2023 8 పేజీలు

శరవేగంగా జిల్లా కేంద్రం రాయచోటిలో అభివృద్ధి పనులు

- రూ.3.50 కోట్లతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్,డిఎస్పీ నూతన కార్యాలయ అధునాతన భవన నిర్మాణాలు పూర్తి
- ఈ నెల 11 న ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, డిజిపి రాజేంద్ర నాథ రెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభానికి చర్యలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం లోనూ, జిల్లా, డివిజన్ స్థాయి కార్యాలయాలకు స్థలాల కేటాయింపు, అధునాతన భవనాల నిర్మాణంలోనూ మరీ ముఖ్యంగా శాంతి భద్రతల పరిరక్షణ, రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, డిజిపి రాజేంద్ర నాధ్ రెడ్డి లు తీసుకుంటున్న చొరవ సత్ఫలితాల దిశగా అడుగులు పడుతున్నాయి. జిల్లా కేంద్రం కాకమునుపే రాయచోటిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, డిఎస్పి కార్యాలయాలను మంజూరు చేయించారు. రాయచోటి పట్టణ ప్రాంతంలో జనాభా విస్తరిస్తున్న దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు అనుగుణంగా పోలీస్ కార్యాలయాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి ,పట్టుదలతో రాయచోటి నియోజక వర్గ ప్రజల కలలు నెరవేరుతున్నాయి. ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలను అందించేందుకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చొరవతో రాయచోటి పట్టణంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి కు రూ.2 కోట్లు, డి ఎస్ పి కార్యాలయ భవన నిర్మాణానికి రూ 1.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ను పట్టణంలోని చిత్తూరు మార్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఎస్ టి కాలనీ వద్ద 1.14 ఎకరాల విస్తీర్ణంలోనూ, డి ఎస్ పి కార్యాలయాన్ని కడప రహదారి మార్గంలో ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా 1.50 ఎకరాల విస్తీర్ణంలో అత్యంత సుందరంగా నిర్మాణాలను, శర వేగంగా భవన నిర్మాణాలను నిర్మింపచేసారు. సదరు భవనాలను ఈ నెల11న ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి.

ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుతో:

ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుతో పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు దోహదపడు తోంది. రోజు రోజుకు విస్తరిస్తున్న పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక్కడ స్టాఫ్ వివరాలు: ఎస్ ఐ: 1, ఏ ఎస్ ఐ:1, హెడ్ కానిస్టేబుళ్లు4, కానిస్టేబుళ్లు 10, హెూమ్ గార్డ్స్ 5, త్వరలో సి.ఐ స్థాయి అధికారిణి ఏర్పాటుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

డిఎస్పీ కార్యాలయం ఏర్పాటుతో:

రాయచోటి ప్రజలకు గతంలో ఒక చిన్న మైక్ పర్మిషన్ కావాలన్నా, ఇతర పోలీసు శాఖ పనులపై పులివెందులకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ వ్యయ ప్రయాసలు తప్పాయి. శాంతి భద్రతల మెరుగునకు డి ఎస్ పి స్థాయి అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండటం స్థానిక పోలీసు అధికారుల సమన్వయంతో మరింత మెరుగ్గా సేవలు అందించే అవకాశం ఏర్పడింది.

ప్రారంభానికి రానున్న డిజిపి రాజేంద్ర నాధ్ రెడ్డి:

ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డి ఎస్ పి కార్యాలయం ప్రారంభాలను ఈ నెల 11 న సోమవారం ఉదయం 10 గంటలకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు రాజేంద్ర నాధ్ రెడ్డి ల చేతుల మీదుగా ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డి ఎస్ పి కార్యాలయం లను శనివారం ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. ఇందుకు తగ్గ ఏర్పాట్లపై డి ఎస్ పి మహబూబ్ బాష, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కాంట్రాక్టర్లు శివమల్ రెడ్డి, శంకర్ రెడ్డి లతో ఆయన చర్చించారు.

రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్‌కే సాధ్యం

ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, శిల్ప రవి

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యపడు తుందని వైయస్సార్ జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నంద్యాల జిల్లా నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవి చంద్రకిషోర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పెద్దాముడియం మండలంలోని కొండ సుంకేసుల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మైలవరం మండల అధ్యక్షురాలు సావిత్రి, వైకాపా నేత చెన్నకే శవ రెడ్డి లు మాట్లాడుతు సీఎం జగన్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంటే ప్రతి పక్షానేతలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నవరత్నాలు పథకం ద్వారా రాష్ట్ర ములోని పేద, బడుగు బలహీన వర్గాల వారికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పాలన కొనసాగిస్తున్నరని సీఎం జగన్ కు అభినందనలు తెలిపారు. కొండ సుంకేసుల గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం మరియు గ్రామ ఆరోగ్యం కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శిల్ప కార్తీక్ రెడ్డి మైలవరం మండలం ఎంపీపీ చెరెడ్డి సావిత్రమ్మ చేరెడ్డిచెన్నకేశవరెడ్డి మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి మాజీ సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి భాస్కర్ రెడ్డి యువ నాయకుడు మల్కి రెడ్డి హనుమంతు రెడ్డి మరియు మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కడప ప్రకాష్ నగర్‌లో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర -కడప: కడప పట్టణము ప్రకాష్ నగర్ కి చెందిన కె.సురేష్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు ఒక కారు బ్యాటరీ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించినది సమాచారం అందుకున్న కడప అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం అయినది. ఈ ప్రమాదం నందు రెండు కార్లు పాక్షికంగా కాలి నష్టమైనదని కడప కేంద్రం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసిరెడ్డి పేర్కొన్నారు.

నాడు అనావృష్టి - నేడు అతివృష్టి

వరదల తాకిడికి కుదేలైన రైతు

విశాలాంధ్ర-పులివెందుల: నిన్నగాక మొన్న అనావృష్టితో కష్టాలు ఎదుర్కొన్న రైతులు నేడు అతివృష్టితో మరిన్ని కష్టాలు మొదలయ్యాయి. ఖరీఫ్ కష్టాలు తీరకముందే మిచౌంగ్ తుపాను వెంటాడటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నోటికాడికొచ్చిన పంటలు నీటిపాలవడం రైతులు జీర్ణించుకోలేకున్నారు. అటు ఖరీఫ్ ఇటు రబీ రెండు సీజన్లు రైతులను తీవ్ర నిరాశపరచాయి. ఇటీవల సంభవించిన మిచాంగ్ తుఫాను వల్ల రైతాంగం కోలుకోలేని స్థితిలో ఉంది. ఆరుగాలం కష్టించే అన్నదాతకు ప్రకృతి వైపరీత్యాలు ఏదో రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. ఏ పంట వేసిన సక్రమంగా దిగుబడి ఇల్లు చేరుతుందన్న నమ్మకం కూడా రైతులలో సన్నగిల్లింది. ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితులు వెంబడించడంతో రైతన్నకు తీరని నష్టం కలిగింది. ఇవి చాలా ఉన్నట్టు రబీ సీజన్ లో తుఫాను కారణంగా సాగులో ఉన్న పంటలన్నీ కన్నీరు మిగిల్చాయి వేలాది రూపాయలు పెట్టుబడి వినియోగించి సాగు చేసిన పంటలన్నీ నీటి పాలు అవడంతో రైతన్న పరిస్థితి దయనీయమైంది. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం అందించే ప్రత్యామ్నాయమే శరణ్యమని రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ, పత్తి పంటలు వేశారు., అయితే వేరుశనగ పంటకు విపరీతమైన ఖర్చు వస్తున్న నేపథ్యంలో ఆ పంటకు చాలామంది రైతులు స్వస్తి పలికారు. కేవలం 10 శాతం మంది రైతులు మాత్రమే సాగించారు. వేరుశనగ స్థానంలో సుమారు 60 నుంచి 70 శాతం మంది రైతులు పత్తి పంట వేశారు. ఇందులో వర్షాభావ పరిస్థితులు పొడచూపడంతో వేరుశనగ పంట బొందుకే పరిమితమైంది. మరికొంత మంది లాభం లేదనుకున్న రైతులు వేరుశనగ పంటను దుక్కులకు పని చెప్పారు. అలాగే పత్తి కూడా దిగుబడి మొదలయ్యే సమయానికి అటు మబ్బులు ఇటు తెగుళ్లు సోకడంతో సాగు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ప్రధానంగా ఎర్రనక్క తెగులు సోకడంతో దిగుబడి తుడిచిపెట్టుకుపోయినట్లు పత్తి రైతులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ ఓ పీడకల గా భావించిన రైతన్నలు రబీ సాగుపై ఆశలు నింపుకున్నారు. కానీ సీజన్ మొదలైన తర్వాత రెండు నెలలుగా చినుకులు లేకపోవడంతో రైతన్నల ఆశలు ఆవిరయ్యాయి. ప్రస్తుతం మిచాంగు తుఫాను వల్ల పదను వర్షాలు వచ్చినా పప్పు సెనగ సాగుకు సమయం ముగిసిందని ఇక లాభం లేదని రైతులు తెలిపారు. ఇప్పుడు అనుకోకుండా సంభవించిన తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులను నట్టేట ముంచింది. ఈ స్థితిలో ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తే రైతుకు కాస్త ఊరట కలుగుతుంది. తదుపరి పంటల సాగుకు ఉచిత విత్తనాలు, ఎరువులు, మరిన్ని దీర్ఘకాలిక పంట రుణాలు లేదా వడ్డీ లేని రుణాలు అందిస్తే రైతులకు కాస్త ఉపశమనం కలుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది.

ఆలయ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న నాయకులు

వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు

బోయినపల్లి గ్రామస్తులు బత్యాలకు ఫిర్యాదు

విశాలాంధ్ర -రాజంపేట:రాజంపేట మండలం బోయనపల్లె గ్రామంలో శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయ నిర్వహణ కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే అండదండలతో కొందరు వైసీపీ నాయకులు ఆక్రమిస్తుండగా సమస్యను పరిష్కరించి గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఆ స్థలాన్ని కేటాయించాల్సిన అధికారులు కూడా ఎమ్మెల్యే ఒత్తిడిలకు భయపడి ఆలయ భూములు ఆక్రమిస్తున్న వైసిపి నాయకులకే వత్తాసు పలుకుతున్నారని బోయినపల్లి గ్రామస్తులు మూకుమ్మడిగా శనివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడుకి ఫిర్యాదు చేశారు.అనంతరం బత్యాల చంగల్ రాయుడు ని బోయినపల్లి గ్రామానికి ఆహ్వానించి వైసిపి నాయకులు ఆక్రమిస్తున్న ఆలయ భూమిని చూపించారు. గత 40 సంవత్సరాల క్రితం బోయినపల్లి గ్రామం లేఅవుట్ ఏర్పాటు చేస్తున్న సమయంలో దేవాలయం కోసం గ్రామ పెద్దలు కొన్ని ప్లాట్స్ ను ఖాళీగా ఉంచడం జరిగిందన్నారు. ఇప్పుడు గ్రామ పెద్దలు, ప్రజలు సదరు స్థలంలో ఆలయ దీప ధూప నైవేద్యాలు కోసం ఒక ప్రత్యేక గదిని నిర్మాణం చేపడతూ ఉంటే నిర్మాణం ఆపేయాలని రెవెన్యూ సిబ్బంది అడ్డు తగులుతున్నారని బత్యాల దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు.గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే గ్రామ ప్రజలు కలెక్టర్,ఆర్డీఓ,తాహసిల్దార్ కు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే అధికారి లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మా కుల దేవస్థానం నిర్వహణ కోసం కట్టడం నిర్మిస్తా ఉంటే అధికారులు అడ్డుకోవడం ఎంత వరకు సబబు అని వేదన వ్యక్తం చేశారు.తక్షణం ఈ విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ స్థలాన్ని దేవాలయానికి చెందే విధంగా చర్యలు చేపట్టాలని బత్యాలకు విన్నవించారు. ఇందుకు స్పందించిన బత్యాల తప్పకుండా ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని బోయినపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి

విశాలాంధ్ర-రాయచోటి: ఆపదలో వున్న వారికి రక్తదానం చేసి ప్రానదాతలు అవ్వండని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ మాజీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ పేర్కొన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీ మహిళకు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ ఓ గర్భిణీ మహిళకు రక్తం అవసరమని వైద్యుల సూచనల మేరకు ఆమె కుటుంబ సభ్యులు తనను సంప్రదించగా పట్టణానికి చెందిన దాత మణి రెడ్డి సహకారంతో దీప బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించడం జరిగిందని తెలిపారు. వైద్యుల సలహా మేరకు ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి హరిష్ చంద్ర, అగ్రి ఆర్మీ సేవ సంస్థ అధ్యక్షులు బిందు రెడ్డి, పవన్, రోహిత్ రెడ్డి, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సులోచన,భవ్య, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ఎంత ముఖ్యమో సంక్షేమం కూడా అంతే ముఖ్యం: ఎమ్మెల్యే మూలె

విశాలాంధ్ర-జమ్మలమడుగు : శనివారం ఉదయం పెద్దముడియం మండలం కొండసుకేసుల గ్రామంలో నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవి చంద్రకిషోర్ కలిసి గ్రామసచివాలయం మరియు రైతు భరోసా కేంద్రం మరియు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి అనంతరం పేదలకు పట్టాల పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పట్టాలు పంపిణి అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ గడిచిన 4 సంవత్సరాల 8నెలల కాలంలో ఎక్కువగా పారిశ్రామీకరణ, వ్యవసాయ రంగాలకే ప్రాధాన్యత ఇచ్చారన్నారు. విద్య, వైద్య, సంక్షేమాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. అయినప్పటికీ కొందరు ఈ రంగాలకు ప్రాధాన్యతను ఇవ్వడాన్ని విమర్శించడం సరికాదని, ప్రజలు, యువత, మేధావులు సరైన దిశగా సానుకూల ధృక్పథంతో ఆలోచన చేసి, జరుగుతున్న అభివృద్ధిపై విశ్లేషించుకోవాలన్నారు. సంక్షేమం లక్ష్యం అభివృద్ధి అని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. వృద్ధులు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లు ఆవశ్యక సంక్షేమ వథకాలన్నారు. సమర్థవంతంగా పథకాలను ప్రజలకు అందించే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నాణ్యమైన సేవలు అందిస్తున్న పాలకులను అభినందించాలన్నారు. రాష్ట్రంలో 1.25 లక్షల సచివాలయ ఉద్యోగాలు, 2 లక్షల వలంటీర్లను ఏర్పాటు చేసి గాంధీజీ కలలు కన్న సువరిపాలనను గ్రామస్థాయికి తీసుకువెళ్లడం కన్నా అభివృద్ధి ఏముంటుందని ప్రశ్నించారు.

పోరాటాలకు పుట్టినిల్లు ఎస్టీయూ

ఎస్టీయు రాష్ట్ర నాయకుడు మల్లు రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రకాల ఉద్యమాలను ముందుండి నడిపిన ఘన చరిత్ర ఎస్టీయూ సొంతమని రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్ర పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపం నందు జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఉద్యమశిక్షణ తరగతులలో భాగంగా శనివారం నిర్వహింఇన కార్యక్రమాన్ని ఉద్దేశింఇ రఘునాథరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి మునుపే నిజాం ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని ఎదిరించి పోరాడిన చరిత్ర ఎస్టీయూది మాత్రమే అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో పోరాడి సాధించుకున్న పలు ప్రయోజనాలకు తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్న నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో మొండి వైఖరి ప్రదర్శిస్తున్న ప్రభుత్వాలకు తెలంగాణ ఎన్నికల ఫలితాలు గుణపాఠం కావాలన్నారు. శిక్షణలో పాల్గొన్న సంఘం కార్యకర్తలకు రిసోర్స్ పర్సన్లు సి.రమేష్, కె.సురేష్‌బాబు, సంగమేశ్వర్‌రెడ్డి తదితరులు ఉద్యమాల ఆవశ్యకతను వివరిస్తూ సంఘ నాయకుడికి ఉండవలసిన అర్హతలు, నియమనిభంధనలు, సెలవు నిబంధనలను సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, ఇలియాస్‌బాష, బాలరాజు, జిల్లా ప్రధాన ఆర్థిక కార్యదర్శులు వెంకటసుబ్బయ్య, మహబుబ్‌బాష, పశ్చిమ గోదావరి జిల్లా నాయకులు రామంద్రారావు, ప్రకాష్‌రావు, జిల్లా నాయకులు రవికేశవరావు, చంద్రహాసరెడ్డి, రామచంద్రారెడ్డి, నాకా చంద్ర శేఖర్, శేఖర్‌బాబు, రవిశంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మండల నాయకులు సిద్దారెడ్డి, సుబ్రమణ్యం, విజయ నరసింహా, శ్రీనివాసులు, సురేష్‌కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ సమావేశంలో మఠం సమస్యలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండల సమస్యలు పరిష్కరించాలని జిల్లా పరిషత్ సమావేశంలో బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు, ముత్యాల రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు చిలేకాం పల్లె వీరనారాయణరెడ్డి మండల పలు సమస్యలు మండల గ్రామాల వారిగా సమస్యలను పరిష్కరించాలని బ్రహ్మంగారి మఠంలో అధికంగా భూ సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రులు, సురేష్ బాబు కడప పార్లమెంటు సభ్యులు, వైయస్ అవినాష్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్ భాష, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్, గణేష్ కుమార్ వివిధ జిల్లాశాఖ అధికారులు మరియు ప్రజాప్రతినిధులువారి ముందు సమస్యలను ఉంచారు జిల్లాలో ఎనుకబడిన మండలంగా బ్రహ్మంగారిమఠం మండలం ఉందని మండలంలో అధికంగా సమస్యలు ఉన్నాయని సమస్యలను పరిష్కరించాలని ప్రతి జిల్లా సమావేశంలో చర్చిస్తున్నామని సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని అధికారులు చూడాలని కోరారు అదేవిధంగా బ్రహ్మంగారిమఠం మండలంలో ఇటీవల తుఫాన్ దెబ్బకు దెబ్బతిన్న వరి పంట మొక్కజొన్న పైర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులకు వరి పంట తీవ్ర నష్టం జరిగిందని ప్రజా ప్రతినిధులు దీనిపై దృష్టి పెట్టాలని ఆర్ఎంబీఅధికారులు కూడా వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల ప్రతి గ్రామంలో డ్రైనేజ్ కాడికల్లో పనులు చేపట్టాలని నిధులు కేటాయించాలని పంచాయితీరాజ్ శాఖలో నిధులు లేక గ్రామాలలో వీధిదీపాలు లేక ప్రజలు తీవ్రస్థాయి ఇబ్బందులు గుర్తువుతున్నారని చీకటిమయంలో ప్రజలు ఉన్నారన్నారు. కొంత నిధులు కేటాయించి గ్రామాలలో పారిశుధ్యం పనులు పారిశుద్ద కార్మికులకు వేతనాలను అందించే విధంగా చూడాలని వారి సమావేశంలో చర్చించారు.

ఐకమత్యమే మహాబలం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం దేవలంపల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి సన్నిధిలో ముదిరాజ్ ఐక్యవేదిక, నాయకులు విజయ భాస్కర్, ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమమునకు ఏపీ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్, కే.నారాయణ, ముదిరాజ్ యువసేన అధ్యక్షులు గూడూరు నాని, ఏపీ ముదిరాజ్ మహాసభ మాజీ అధ్యక్షుడు కృష్ణమోహన్, పాల్గొని మాట్లాడుతూ ముదిరాజులు అందరూ ఐకమత్యంతో ముందుకు సాగి చదువుపై మక్కువ పెంచుకొని ఇతర కులాల సహాయ సహకారాలు అందించుకొని భవిష్యత్తులో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ముదిరాజ్ జాతి చరిత్రను పుస్తక రూపంలో అందించిన గుంటూరు జిల్లా వాసి శ్రీ భీమనాధుని శ్రీనివాస్ ముదిరాజు గారిని కుల బంధువులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వై.హైమావతి, రాజంపేట అన్నమయ్య ముదిరాజ్ అధ్యక్షులు శివశంకర్, దేవేంద్ర, ఎక్స్ జెడ్పిటిసి నరసింహులు, మాగి వెంకటరమణ మద్దుల రామచంద్రయ్య, కొర్లకుంట కృష్ణయ్య, చలపతి, మొదలగువారు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర - మైలవరం : ప్రశాంతంగా వున్నా గ్రామాలలో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య హెచ్చరించారు. శనివారం రాత్రి మండలంలోని తొర్రివేముల గ్రామంలో జిల్లా యస్పి ఆదేశాల మేరకు గ్రామ సభ మరియు పల్లె నిద్ర కార్యమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ ఐ మాట్లాడుతున్నా రానున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎలాంటి గోడలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. గ్రామాలలో అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని తెలిపారు. అనంతరం ఇరువర్గాలకు చెందిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చదువుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడితో చంపేస్తారా

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జుల వలరాజు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో హోచిమెన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చదువుల పేరుతో విద్యార్థులను చంపేస్తారా, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించిన ప్రైవేటు విద్యాసంస్థలకు కార్పొరేట్ విద్యాసంస్థలకు అవి చెల్లుబాటు కాదు అన్నట్లు వ్యవహరిస్తూ నిబంధనలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు ప్లే గ్రౌండ్, అర్హత గల ఉపాధ్యాయులు, పాఠశాల గడువు సమయాలు వీటన్నింటినీ ప్రభుత్వ నిబంధనం లెక్కచేయకుండా విద్యాసంస్థలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్న ఎంఈఓ, డీఈవో దేనికి సంకేతాలు పంపుతున్నారో తెలపాలని తక్షణం విద్యార్థుల పరిరక్షణ కరువైందని డీఈవో రాఘవ రెడ్డి స్పందించి విద్యార్థుల చుట్టూ అల్లుకున్న కార్పొరేటర్ ర్యాంకుల వలయాన్ని తొలగించాలని అందులో ఉన్న విద్యార్థుల మానసిక స్థితిగతులను రక్షించాలని అన్నారు. లేకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అరుణ్ ఉపాధ్యక్షులు ఎల్ చంద్ర, నగర నాయకులు తేజ అకిరానంద్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సమైక్య సెమీ క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : శనివారం కడప నగరం ప్రకాష్ నగర్‌లో ఉన్న సిబిటిసి ప్రార్థన మందిరంలో ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ల అధ్యక్షులు, మరియు కార్యదర్శుల సమావేశం జరిగింది. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం సాయంకాలం స్టార్ ఫంక్షన్ హాల్ లో ఉన్న ఇండిపెండెంట్ పాస్టర్స్ అన్ని సంఘాలతో కలిసి "సమైక్య సెమీ క్రిస్మస్ వేడుకలు" జరుగును. కడప నగరంలో ఉన్న ఇండిపెండెంట్ పాస్టర్లు, వారి సంఘాల సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప సిటీ పాస్టర్లు బిషప్ డానియల్ కృష్ణ దాస్, బ్రదర్ షడ్రక్ రాజు, రెవ. మల్లెం విజయభాస్కర్, పాస్టర్ డేవిడ్ రాజ్, పాస్టర్ పుల్లూరు శ్రీనివాసులు, పాస్టర్ పి మహేష్, పాస్టర్ ప్రేమానందం, పాస్టర్ జాన్, పాస్టర్ విజయ శేఖర్, బిషప్ శామ్యూల్ బాబు,పాస్టర్ జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ జన్మదిన వేడుకలను

ఘనంగా నిర్వహించిన నాయకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టిన రోజును శనివారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు, నిరాడంబరత నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి , పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి కార్యదర్శి చీకటి చార్లెస్.. పత్తిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మల్లెం విజయభాస్కర్, జిల్లా మాజీ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు షేక్ గౌసియా నాగరాణి లావణ్య, గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, అబ్దుల్ రసూల్ మామిళ్ళ బాబు, మామిళ్ళ, నరసింహులు, చెప్పలి పుల్లయ్య, నరసింహారెడ్డి, అమీర్ భాష, సతీష్ కుమార్, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పెంపు నిర్ణయం చారిత్రకం

విశాలాంధ్ర-తొండూరు: వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టిన నేపంచంలో ఆరోగ్యశ్రీ పెంపు నిర్ణయం చారిత్రకమని డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు లక్షల వరకు ఉన్న ఆరోగ్యశ్రీ ఆర్థిక సాయం రూ. 25 లక్షల వరకు పెంచడం గొప్ప విషయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్ పాలనలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. వైద్య రంగానికి కూడా అధిక ప్రాధాన్యత నివ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా సీఎం జగన్ అమలు చేయడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలుస్తారన్నారు. మొత్తం మీద ఆరోగ్యశ్రీ ఆర్థిక సాయం పెంపు పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తుందని కిషోర్ వెల్లడించారు.

వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మారుమూల గిరిజన గ్రామమైన ఆరోగ్య పురంలో కలిసి ఉన్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి పూజలు అభిషేకములు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అమ్మ నాయక్ తెలిపారు. కార్తీక నాల్గవ శనివారం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా పూలతో అలంకరించి అభిషేకములు అర్చనలు చేయడం తో పాటు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు తెలిపారు. అలాగే అక్కడే ఉన్న ఆంజనేయస్వామి విగ్రహం వద్ద భక్తులు పూజలు నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

వైభవంగా దేవరకొండ భానుమూర్తి శర్మ తిరుమల పాదయాత్ర

భక్తులకు అల్పాహార విందును ఏర్పాటు చేసిన మేడా

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం హస్తవరం చెర్లోపల్లి కోదండ రామాలయం నుంచి శ్రీశ్రీ దేవరకొండ భానుమూర్తి శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన తిరుమల మహా పాదయాత్ర శనివారం అంగరంగ వైభవంగా వైభవంగా సాగింది. పాదయాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి చెర్లోపల్లి కోదండరామస్వామి ఆలయంలో సీతామహాలక్ష్మి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో కలియుగం శ్రీ వెంకటేశ్వర స్వామి మాలాధరణ ధరించారు. శనివారం తెల్లవారుజామున పద కవితా పితామహుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అన్నమయ్య తిరుమలకు నడిచి వెళ్లిన మార్గాన తిరుమలకు వెళ్లేందుకు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలుదేరిన పాదయాత్ర నిర్వాహకులు భానుమూర్తి స్వామికి ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి ఘన స్వాగతం పలికారు. గోవింద మాల ధరించిన పాదయాత్ర భక్తులకు రాజంపేట మండలం ఊటుకూరు సమీపం లోని అశోక గార్డెన్స్ కళ్యాణ్ మండపంలో అల్పాహార విందును ఏర్పాటు చేసి పాదయాత్ర భక్తులకు స్వయంగా వడ్డిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట మండల వైఎస్ఆర్‌పి ముఖ్య నాయకులు ,యువ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతి 47 వ జన్మదిన వేడుకలు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో వైసిపి నాయకులు కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జన్మదిన వేడుకలలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జిల్లా కో ఆప్షన్ మెంబర్ వైఎస్ అన్వర్ భాష, కొరెడ్డి శిద్దయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విపిఆర్ ఖండ్రిక సహకార సొసైటీ చైర్మన్ కొండూరు సుదర్శన్ రాజు, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, కోటగుండ్ల గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, నాయని హరికృష్ణారెడ్డి, కంపరాజు నాగేంద్రరాజు, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,మారెళ్ల రాజేశ్వరి, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి రమేష్ బాబు, ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య, తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, పందేటి జనార్దన్ రాజు, మల్లు కృష్ణారెడ్డి, దామర్ల శిద్దయ్య, డివి రమణ, భూంపల్లి నాగరాజు, కొర్లకుంట శంకర, మారెళ్ల చందు, రౌఫ్, అంజనేయులు, దామర్ల గణేష్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దోచుకోవడం దాచుకోవడం కాంగ్రెస్ సిద్ధాంతం:బిజెపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జిల్లా అధికార ప్రతినిధులు వివి చలపతి పాలెం సురేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు అనే వ్యక్తి పైన గత మూడు రోజులుగా ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో జార్ఖండ్‌లోని అతని నివాసంలో మరియు ఒడిస్సాలోని మద్యానికి సంబంధించిన వ్యాపారాల మీద నిర్వహించిన దాడులలో దాదాపు 300 కోట్లకు పైగా నగదు రూపంలో దొరికింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంభకోణాల పార్టీ అనేది ఆది నుంచి రుజువు అవుతూనే అదేవిధంగా ధీరజ్ సాహు లాంటి అవినీతిపరులను కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా మేము కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులువి లక్ష్మీనారాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిబాలకృష్ణ యాదవ్ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు బొమ్మన విజయ్ రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చాకార్యవర్గ సభ్యులుశివ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Senior Civil Judge: Rayachoti
I.A.No.202/2021, O.S.No.21/2021
Galiveeti Chandra Mohan Reddy
..Plaintiff/Petitioner
Vs
T.Ramakrishna Reddy
...Defendant/Respondent

SUIT SUMMONS TO THE DEFENDANT/RESPONDENT

T.Rama Krishna Reddy S/o T.Chenna Reddy D.No: 48/110-A, Kothapeta, Rayachoti Town and post, Annamaiah District.

Please take summons / Notice that the I.A.No.202/2021 in O.S.No.21/2021 is posted to 19.12.2023 against you and the Hon'ble Court was pleased to order Summons/Notice to you to appear before this Hon'ble Court on 19.12.2023 at 10.30 AM through the Counsil or in person and file your objection if any, failling which the I.A. and O.S. will be decided set-Ex-parte.

Hearing Date : 19.12.2023
By Order of the Court

GUDI VENUGOPAL
Advocate, Tirupati
Advocate for Plaintiff/Petitioner
Cell: 9393212108

In The Court Of The Hon'ble Principal Dist Judge: Kadapa
M.V.O.P No. 517/2022

Balellugari Bharath o/s Pullaiah, Aged about 16 years, Minor, Rep by his fother as natural guortion, B. Pullaiah
... Petitioner

V/S

Mega Destilleries, M.S.Eagle Distilleries, Rep by its Proprietor, M. Smoda Reddy, owner of the allus bearing no. Ap-04-v-3876, R.o D.No.2-13-10, IInd Floor, D.N.R Towers, Kotireddy Circle, Kadapa City
....Respondent No.1

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా! నాపైనరు కొడుక్కు ప్రతివాది యొక్క ఆల్విన్ లారీ వాది, ఆక్సిడెంట్‌లో కలిగిన గాయాలకు గాను, వాది పైప్రతివాదిపైన దాఖలుచేసిన పిటిషను వాయిదా 29.12.2023వ తేదిన వున్నది. కావునపై ప్రతివాది 29.12.2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు వకీలు ద్వారాగానీ, లేక ఖుద్దున గానీ పైకోర్టునందు హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

యం. రామాంజనేయ రెడ్డి,
టి. శ్రీనివాసులు రెడ్డి
అడ్వకేట్స్, కడప

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM MANDAL
OS NO. 83/2022

Bandi Konda Reddy, s/o B. Muni Reddy, Aged 55 Years, Agasthalingaya palli (vi), Kamalapuram Mandal. Kadapa Dt.

V/S

Middechennugari, Chandrayudu, s/o M. Santanna, Aged 55, Residing at D.No.5/124, Vallur Mandal, Kadapa District.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా! నీవు వాదికి బాకీ వున్నందున కమలాపురం కోర్టువారు ఓ.యస్.నెం. 83/2022 నెంబరుగా వున్నది. ఈ కేసు నీకు వాయిదా 12-12-2023వ తేదిన ఉదయం 10:00 గంటలకు వున్నది. నీవు కానీ, నీతపున వకీలు ద్వారా కానీ హాజరు కావలెను. అటులేని యెడల మీపై కోర్టు వారు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

// బై కోర్టు ఆర్డర్//

B. PUSPHA RAJU, B.A., B.L.,
ADVOCATE & NOTARY
KAMALAPURAM

తిరుమలకు భక్తుల పాదయాత్ర

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల నియోజకవర్గం లింగాల నుంచి సుమారు 50 మంది భక్తులు శనివారం తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్ర బృందం ఆర్గనైజర్ శివరామ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తాము 13వ సారి తిరుమల పాదయాత్ర చేపట్టామన్నారు. బహుశా 14వ తేదీ కి తిరుమల చేరుకొని అక్కడ శ్రీవారికి మొక్కు చెల్లిస్తామన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సకల సంపదలు కలగాలని, కరోనా వంటి విపత్కర పరిస్థితులు దరిదాపుల్లోకి కూడా రాకుండా ఉండాలని తాము శ్రీవారిని వేడుకోనున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు.

గర్భవతులకు వైద్యశిబిరం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయాన (పీఎంఎస్ఎమ్ఏ) కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శనివారం గర్భవతులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు, గైనకాలజిస్టు డా.వల్లంకొండు అనూష పాల్గొని గర్భవతులను ఉద్దేశించి మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారంతో పాటు క్రమం తప్పక వైద్యులు సలహాలను పాటించాలన్నారు. క్రమం తప్పక డాక్టర్ వద్ద పరీక్షలు చేయించుకొని వారి సూచనలను పాటించాలన్నారు. వైద్యాధికారి డా.నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదిన పీఎంఎస్ఎంఏ కార్యక్రమం ఇక్కడ జరుగుతుందని, ఆసుపత్రి పరిధిలో అన్ని సచివాలయాలలోని గర్భవతులు సేవలు పొందాలని తెలిపారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. అనంతరం డా.వల్లంకొండు అనూష 39మంది గర్భవతులకు వైద్యపరీక్షలు, రక్తపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి, హెల్త్‌సెక్రటరీలు, ఆశాలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంతోనే మనిషికి ఆరోగ్యం

ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుబాన్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మానవుడు మనుగడ సాధించాలన్నా ఆరోగ్యకరంగా ఉండాలన్నా ఆయుర్వేదంతో సాధ్యమని ఆయుర్వేదం, ప్రకృతి వైద్యులు క్వారీ అబ్దుల్ సుబాన్ అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని మలకాటపల్లె క్రాస్ వద్ద ఉన్న నూరాబాద్ వద్ద ఏర్పాటు చేసిన మదరసాలో పేదలకు, ఇమామ్‌లకు, మౌజన్‌లకు ఆయన ఆర్థికసాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ప్రతి ఒక్కరు ఆయుర్వేద వైద్యం తెలుసుకోవాలని అప్పుడే తన జీవన ప్రమాణాలు పెరుగుతాయని ప్రతి ఒక్కరు వారి పిల్లలు చదువుకునేలా ప్రోత్సహించాలని చదువుకున్న విలువ దేశం,ప్రపంచంలో ఎక్కడ లేదని తమ పిల్లలను చదివించే విధంగాకృషి చేయాలన్నారు. ఒంటిమిట్ట మదరసా వద్ద ప్రకృతి వైద్యశాల ఏర్పాటు చేస్తున్నానని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ప్రకృతి ఆరోగ్యం వలన మనిషికి సైడ్‌ఎఫెక్ట్స్ రావని శరీరానికి హానికలుగజేయవని ప్రతి ఒక్కరు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం, యునాని వాడాలని తద్వారా వారి ఆరోగ్యం బాగుంటుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వైద్యుడు సుబాన్, ప్రకృతి వైద్యుడు షఫీ, సీనియర్ జర్నలిస్టు ముస్తఫా, సీనియర్ విలేకరి మురళీమోహన్, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకలలో ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి పట్టణం మదనపల్లె రహదారి మార్గంలో సిబ్యాలభోగ్యంపల్లె కు చెందిన గుండ్లూరు ప్రసాద్ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రత పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరు

విఎస్ అమీర్‌బాబు, అల్లంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్,మన్మోహన్ రెడ్డి టిడిపి కార్పొరేటర్ ఉమాదేవి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ఉపాధ్యక్షులు, 15 వడివిజన్ ఇన్చార్జ్ కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కడప నియోజకవర్గపు మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలం ఖాన్ పల్లి లక్ష్మి రెడ్డి, టిడిపి నాయకులు దుర్గ ప్రసాద్, సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి లు హాజరై మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మోగిస్తున్నట్లు ప్రజలు ఎక్కడ చూసినా తండోప తండాలుగా ఉచితంగా వచ్చి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టిన ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారన్నారు. తప్పుడు కేసులు నమోదు చేసినప్పటికీ నిర్బంధించాలనుకోవడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి ,మాజీ వార్డు నంబర్ జయరాం రెడ్డి, 42 వ డివిజన్ ఇంచార్జ్ అంబవరం రామాంజనేయరెడ్డి, 43 డివిజన్ ఇంచార్జ్ అరవ శివకుమార్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవలకుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , 47 వడివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య,39 వ డివిజన్ నాయకులు ఇలియాస్, గౌస్ పీరు, ఉక్కాయ పల్లె రాజన్న యాదవ్ ,మురళి యాదవ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, రవి శంకర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, 6వ డివిజన్ కొండాయ పల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, ఎన్టీఆర్ వీరాభిమాని రామానాయుడు, రామసుబ్బయ్య నాయుడు ,11 వ డివిజన్ ఇంచార్జ్ దేరంగుల శివ ,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, తెలుగు యువత కడప నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి,మహిళా నాయకురాలు బీదోళ్ళ స్వర్ణలత, తాటగిరి నిర్మల , చిప్పగిరి మీనాక్షి,మల్లేశ్వరి , అరుణ, అమరావతి, 15వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ యువకులు వెంకటేష్, మనోహర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పల్లె సుధాకర్ రెడ్డి, చెర్లోపల్లె వెంకటసుబ్బయ్య, చర్లో పల్లె ప్రసాదు, ఈశ్వరయ్య, గోవిందు, ఈశ్వర్ నాయక్, నాగయ్య, సుబ్బారెడ్డి, అంకయ్య, దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామిరెడ్డి, చాన్ బాషా, నారాయణ, మద్దిలేటి, శివ, ఆంజనేయులు, సుధాకర్,సుందరయ్య, మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, నరేష్, సంజీవులు, రాజారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాజమండ్రి వెంకటేష్, లక్ష్మీనారాయణ, రాజా యాదవ్,మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, సావిత్రి, నాగమ్మ, వెంకటలక్ష్మి, ఓబులమ్మ, మరియమ్మ, గోపాలమ్మ, పావని, రాములమ్మ, అంజలి దేవి, విజయలక్ష్మి, రాజమ్మ, అనురాధ, గాయత్రి, చాముండేశ్వరి, అంజనమ్మ, లీలావతి, రాజ్యలక్ష్మి, శాంతి కుమారి, సుబ్బలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు,క్లస్టర్లు, యూనిట్, డివిజన్ ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు నగర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

అభివృద్ధి పట్ల అధికార, ప్రతిపక్ష నాయకులకు చిత్తశుద్ధి లేదు:బీజేపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో అభివృద్ధి పట్ల అధికార పార్టీ, ప్రతిపక్ష నాయకులకు చిత్తశుద్ధి లేదని బీజేపీ నియోజికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు వివరించారు. శుక్రవారం గొర్రె శ్రీనివాసులు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో గత వారం రోజులుగా అధికార పార్టీ ఎమ్మెల్యేపై ప్రతిపక్ష నాయకులు వరదరాజుల రెడ్డి, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, లింగారెడ్డిలు అవినీతిపై అనేక రకాల విమర్శలు ఏస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే మరియు ప్రతిపక్ష నేతలు అభివృద్ధి మీద మాట్లాడటం లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 13జిల్లాలను అప్‌గ్రేడ్ చేస్తూ జిల్లాలను పెంచారని, రాయచోటిని అన్నమయ్య జిల్లాగా చేయడం ఆయా ప్రాంతంలోని నియోజికవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకం అవుతున్నారని అన్నారు. ప్రస్తుతం ఇంకో జిల్లాను పెంచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రొద్దుటూరును జిల్లా కేంద్రంగా చేయడంలో ఉన్న చిత్తశుద్ధి ఎమ్మెల్యేకు లేదన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీని పులివెందులకు తీసుకువెల్తున్నారని, ప్రొద్దుటూరులో ఉన్న డీఎఫ్ఓ ఆఫీసును కడపకు తరలించారన్నారు. ఎమ్మెల్యే ప్రభుత్వం ఉంటూ దోపిడి తప్ప మరొకటి లేదన్నారు. రూ.150కోట్లు ఆస్థులు ఎలా సంపాదించారో ప్రజలకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో పట్టన అధ్యక్షులు సుబ్రమణ్యం, గౌరి, నాగేంద్ర పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు శుభసూచికం:పోతిరెడ్డి బ్రదర్స్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని కాశీవిశ్వేశ్వర దేవాయలం నందు శబరిమలైకువెళ్లే అయ్యప్పస్వామి భక్తులకు దాదాపు 100మంది స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం మాకు దైవమిచ్చిన వరమని పోతిరెడ్డి బ్రదర్స్ రామిరెడ్డి, నాగిరెడ్డి అన్నారు. శనివారం ఒంటిమిట్ట కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు గురుస్వామి అయిన నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు వందమంది స్వాములు ఇరుముళ్లు కట్టుకొని వెళుతున్న సమయానికి మధ్యాహ్నం కావడంతో పోతిరెడ్డి సోదరులు వచ్చిన వారందరికీ కుటుంబ సభ్యులకు, అయ్యప్పస్వామి భక్తులకు, ఇరుముడి కట్టిన భక్తులకు పులిహోర, పెరుగన్నం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెరువు కట్టపై వెలసిన కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద గురుస్వామి నిత్యానంద రెడ్డి, ప్రవీణ్ సమక్షంలో ఎంతో భక్తితో అయ్యప్ప నామస్మరణ చేస్తూ ఇరుముళ్ళు ధరింపజేశారు. పెద్ద సంఖ్యలో శివాలయం వద్ద నుండి తరలి వెళ్తున్న అయ్యప్ప భక్తులను పరామర్శించేందుకు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ రాము రెడ్డి మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఎంతో ఆసక్తితో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నామని అయ్యప్ప భక్తులకు అన్నదానం చేయడంలో ఎంతో ఆనందం కలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ముస్తఫా, కాశీ విశ్వేశ్వర ఆలయ చైర్మన్ గుండ్రాతి మహేశ్వరయ్య, భక్తులు పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న బొజ్జ ప్రదీప్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల గిరినగర్‌కు చెందిన బొజ్జ ప్రతిప్ (బాబీ)కు చెందిన కోటక్ బ్యాంక్ అకౌంట్ ఖాతాకు రూ.20,000/- ఎవరో గుర్తు తెలియని వారి ఖాతా నుండీ నాకు క్రెడిట్ అవ్వడం జరిగిందని తెలుసుకొని శనివారం ఉదయం తెలియని ఖాతాలో నుండీ జరిగిన బదిలీ తమది కాదని నిర్ణయించుకొని స్థానిక పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రెడ్డికి అప్పగించడం జరిగింది. ఈ విషయంపై తన మిత్రులైన పొట్టిపోగు జాన్సన్, ముండ్లపాటి సందీప్, బొజ్జ బాబు, దాసరిపల్లి చిన్నప్ప, ఎ. పుల్లయ్య, బి. కిరణ్ ని పోలీస్ వారు నిజాయతిని చాటుకున్న యువకులని అభినందించారు.

ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం

విశాలాంధ్ర-గాలివీడు:మండలకేంద్రంలో స్థానిక శెట్టివారిపల్లెలో గురుస్వామి గంగి శెట్టి కుమారుడు నాగరాజు నివాసంలో శ్రీవారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.తిరుపతి గోవిందు భజనమండలి ఆధ్వర్యంలో గురుస్వామి ఆవిలాల కృష్ణ దాస్ సారధ్యంలో పద్మావతి వెంకటేశ్వర స్వామి స్నపన తిరుమంజన సేవ కళ్యాణోత్సవం కన్నుల విందుగా సాగింది. గోవిందు మాలదారులు, అయ్యప్పస్వామి మాల దారులు గ్రామ స్థులతో కలిసి పెద్దఎత్తున అన్నమయ్య కీర్తనలతో స్తుతించారు.కళ్యాణ మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహెూత్సవానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాధాలను అందజేశారు.

ఓటమి భయంతోనే సీఎం జగన్ 27 యాక్ట్ జీవో జారీ

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: వచ్చే ఎన్నికల్లో ఓటమిని చవిచూస్తామని భయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 27 యాక్ట్ చీకటి జీవోను రాత్రికి రాత్రే జారీ చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. శనివారం రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం(బత్యాల భవన్)లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుడిషియల్ పవర్స్ లేకుండా 27 ఆక్ట్ ను మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ జీవో మొత్తం వైసిపి స్వలాభాల కోసమే చేశారని ఆరోపించారు. సాధారణంగా భూముల విషయంలో, అన్నదమ్ముల మధ్య గాని కుటుంబ సభ్యుల మధ్య గాని అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చునని తెలిపారు. కానీ ఈ 27 ఆక్ట్ జీవోలో కేవలం డిప్యూటీ తాసిల్దార్లకు ఫుల్ పవర్ స్ ఇచ్చి కోర్టుకు న్యాయవాదులు, బాధితులు అప్పీలేట్ చేసుకునే వీలు లేకుండా చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైనా వైసిపి కి ఎదురు చెప్తితే అటువంటి వారి భూములను ఏకంగా వేరే వాళ్ళ పేరుతో మార్పు చేసి బెదిరించేందుకు ఈ యాక్టును తీసుకొచ్చారని తెలిపారు. కావున వెంటనే ఈ 27 యాక్ట్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ ఎన్నికల అప్పుడు కూడా ఎలక్షన్ కమిషన్ కు పవర్ లేకుండా కేవలం పోలీసులకు పవర్ ఇచ్చి ఏకగ్రీవాలు చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో కూడా అదేవిధంగా చేసేందుకు జుడిషియల్ కు పవర్ లేకుండా చేసి ఈ యాక్టును తీసుకొచ్చారని విమర్శించారు. మీరు ఎన్ని జీవోలు తీసుకొచ్చి ఓటర్లను భయపెట్టిన వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఇలాంటి పిచ్చి జీవోలు అన్నింటిని మా నాయకుడు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి చెప్పి రద్దు చేయించి చెత్త బుట్టలో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గ్రామోత్సవం

విశాలాంధ్ర - సుండుపల్లి : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే కళ్యాణం అనంతరం రాత్రి గ్రామోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగానే ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భూదేవి శ్రీదేవి విగ్రహాలను ఏర్పాటు చేసి పూలతో అలంకరించి మేల తాళాలు డప్పు వాయిద్యాల మధ్య కోలాటాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తమ ఇంటి ముందుకు వచ్చాడని పలువురు భక్తులు కాయ కర్పూరం కానుకలు సమర్పించి పూజలు నిర్వహించారు. పీలేరు రోడ్డు నుండి వైశ్య బజార్ కృష్ణ నగర్ బస్టాండ్ మీదుగా సాయన్న గారి పల్లి రోడ్డు వినాయక నగర్ రోడ్డు తోపాటు పలు ప్రాంతాలలో పురవీధుల్లో గ్రామోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అయ్యప్ప స్వామి భక్తులు గోవిందస్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రహరీ నిర్మించిన తర్వాతే రోడ్డు విస్తరణ చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక,జడ్పీ ఉన్నత పాఠశాలల ఆవరణంలోని ప్రహరీ గోడ,టాయిలెట్స్ ను ఏర్పాటు చేసిన తర్వాతనే జడ్పీ హైస్కూల్ ప్రహరీని పడగొట్టాలని ఆదివారం స్థానిక శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేంపల్లి రాయచోటి ప్రధాన రహదారి విస్తీర్ణంలో భాగంగా జడ్పీ పాఠశాల ప్రహరిని పగలకొట్టికెందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని అయితే దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడతారని వారు పేర్కొన్నారు. 287 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో టీవీ,కంప్యూటర్ సహా ఇతర విలువైన వస్తువులు ఉన్న కారణంగా ప్రహరీ గోడ లేకపోతే వాటిని రక్షించడం కష్టమని, అందుకోసం తొలుత బాత్రూములు,ప్రహరీ గోడను నిర్మించి ఆ తర్వాత ప్రస్తుతం ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని తర్వాత విస్తరణ పనులు పూర్తి చేయాలంటూ ఉపధ్యాయులు వేంకటేశ్వర్లు, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, రెడ్డెన్న,స్కూల్ కమిటీ సభ్యులు ముబారక్, రవిశంకర్,ఖాన్ బాషాలతో కలిసి శనివారం ఉదయం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కాగా సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రతి విద్యార్థి రక్త గ్రూపు నిర్ధారణ చేయించుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి విద్యార్థి రక్త గ్రూపునిర్ధారణ చేయించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్త గ్రూపు నిర్ధారణ శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త గ్రూపును నిర్ధారించుకోవడం ఎంతో ప్రాముఖ్యమన్నారు. ఎంతో ప్రాముఖ్యత గల రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రయోజిత కార్యక్రమాలను నిర్వహించిన సేవా సమితి అధ్యక్షుడు రాజును ఆయన అభినందించారు శిబిరంలో సుమారు 670 మంది విద్యార్థులకు రక్త గ్రూప్ నిదాన పరీక్షలు నిర్వహించినట్లు రాజు వెల్లడించారు. కార్యక్రమంలో నగరిగుట్ట, బాకరాపురం, కోవరం గుట్టపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్లు సురేష్, సంపత్ కుమార్, శ్రావణి, నేత్రనిది టెక్నీషియన్ హరీష్, సేవా సమితి అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది:చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పాతబస్టాండు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లడుతూ ఆకలితో ఉన్న పదిమంది కడుపు నింపాలన్న ఆశయంతో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, రవి, రామచంద్రరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్ కాంగ్రెస్:ఉట్టి శ్రీనివాసులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : నిన్నటి రోజున జార్ఖండ్లో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంటి పైన చేసిన కేంద్ర ఐటీ దాడుల్లో 300 కోట్ల రూపాయల నగదు దొరకడం చాలా ఆశ్చర్యకరమని బిజెపి బద్వేల్ అసెంబ్లీ ఇన్చార్జి ఉట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ యొక్క విస్తృత పరిణామానికి యావత్ దేశమంతా ఉలిక్కిపడిందన్నారు. ఒక జార్ఖండ్లోనే కాకుండా ఒరిస్సా, ఇంకా ఇతర ప్రాంతాల్లో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంటిపైన ఏకకాలంలో కేంద్ర ఐటీ విభాగం చేసిన దాడుల్లో అధిక మొత్తంలో బంగారం కూడా దొరికింది అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ఉగ్రవాద దాడులు, అవినీతి కుంభకోణాలు అధికంగా ఉంటాయన్నారు. అలివి గాని హామీలు, ఆచరణకు సాధ్యం కానీ హామీ లతో ప్రజలను మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకుని ఇటువంటి కుంభకోణాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది అన్నారు. దేశద్రోహ తిమింగలాలను, అవినీతి తిమింగలాలను కాంగ్రెస్ పార్టీ పెంచి పోషిస్తుంది అన్నాడు. ప్రజాధనాన్ని దోచుకోవడము, దోచుకోవడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని కాంగ్రెస్ పార్టీకి పొరపాటున కేంద్రంలో అధికారం వస్తే ప్రతి ఎంపీ ఇంట్లో వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ప్రత్యక్షమవుతుందన్నారు. దీనివలన దేశం దివాలా తీసే పరిస్థితి వస్తుందన్నారు. ఇప్ప టికే దేశంలోని మేధావి వర్గం అంతా భారతీయ జనతా పార్టీనే అధికారం చేపట్టా లని, కాంగ్రెస్ పార్టీ లాంటి అవినీతి పార్టీ లకు దేశంలో స్థానం కూడా ఉండకూడదని ముక్తకంఠంగా తెలుపు తున్నారు. దేశ ప్రజానీకం కూడా దేశంలో జరుగుతున్న టువంటి వాస్తవ పరిస్థితులను గమనించి అవినీతి పార్టీలను దూరంగా ఉంచాలని, తమ ఓటు ద్వారా దేశ బహిష్కరణ చేయాలని ఉట్టి శ్రీనివాసులు తెలిపాడు.

జనసేన పార్టీని ఆదరించండి

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలం లింగంపల్లి ప్రధాన రహదారి రోడ్ల పరిస్థితి పై మండల జనసేన పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం సొంత జిల్లాలో రోడ్లు అభివృద్ధి శూన్యమని పవన్ కళ్యాణ్ పై విమర్శించడం మానుకొని పరిపాలన చేయాలని మా పార్టీ పొత్తులపై విమర్శించడం మానుకొని గ్రామాల్లో అభివృద్ధి చేయాలని శనివారం లింగంపల్లి గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు రాజేష్,ఆధ్వర్యంలో జన సైనికులు బాల సాయి, పసుపులేటి కళ్యాణ్, ఆవుల రాజా, అతి కారి,అయ్య వారయ్య, దుగ్గి సుబ్బయ్య,వెంకట్,తదితరులు పాల్గొన్నారు. వైసిపి వారు పవన్ కళ్యాణ్ విమర్శించడం మాని అభివృద్ధిపై శ్రద్ధ చూపాలని మా పొత్తులపై మాట్లాడే శ్రద్ధ గ్రామ పంచాయతీలో అభివృద్ధి చేయాలని లింగంపల్లిలో వైసిపి వారు పర్యటించాలని ప్రజా ఆగ్రహం తప్పదని జనసేన పార్టీ మండల కార్యవర్గ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బటన్ నొక్కడంపై ఉన్న ప్రేమ గ్రామ పంచాయతీలపై చూపించాలని తెలియజేశారు. ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం అంటూ పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ గ్రామస్తులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

రాజీమార్గమే రాజమార్గం: జడ్జి అంజనీ ప్రియదర్శిని

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : రాజీమార్గమే రాజమార్గం అని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అంజని ప్రియ దర్శిని పేర్కొన్నారు. శనివారం ఆర్ఎస్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ అద్వర్యంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కోర్టుల చుట్టూ తిరుగి సమయం వృధా చేసుకునే దాని కన్నా రాజీపడటం మంచిదన్నారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి మండలాలకు సంబం ధించినటువంటి సివిల్, క్రిమినల్,చెక్ బౌన్స్, మాట్రిమోని తదితర కేసులు అన్ని కలిపి 89 కేసులు న్యాయవాదులు,పోలీసుల కృషితో పరిష్కరించా మన్నారు. ఇందులో భాగంగా 39,59,495 రూపాయలు వివిధ కేసులలో కక్షిదారులకు ఇప్పించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిన్నబాబు, స్థానిక న్యాయ వాదులు అద్దెపల్లి వెంకటరామరాజు,ఆర్ సి సురేష్ బాబు,కెజెపి రెడ్డయ్య,సిద్దిలింగం మధుసూదన్,శంకర్ రెడ్డి,ఇందిర, సింగన శంకరయ్య,బివి రమణయ్య, సురేష్ రెడ్డి, సింగమాల నరసింహారావు, కోర్టు స్టాఫ్, సి.ఐ.టి మధుసూదన్ రెడ్డి, ఎస్ఐ-1 హసావత్ డాక్టర్ నాయక్, ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు, పోలీసులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
(UGC-AUTONOMOUS INSTITUTION)
Madanapalle - 517325, Annamayya Dist., Andhra Pradesh
MBA & MCA - Admissions Notification
Spot Admissions AY: 2023-24
A few seats are available in MBA & MCA. The eligible candidates are required to attend in person along with original certificates on 12-12-2023 at 10:00 AM. Admissions will be made as per the guidelines of APSCHE.
For Further details logon to www.mits.ac.in
Contact: 8712655132/8712655138/8712655134/9100601116

పీలేరు అభివృద్దే లక్ష్యం : హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు అభివృద్దే లక్ష్యమని పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి సలహా సభ్యులు హబీబ్ భాషా (యంగ్ స్టార్) పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హబీబ్ భాషా కలసి పీలేరు అభివృద్ధి, వైసిపి పార్టీ బలోపేతం, సంక్షేమ పథకాలు తదితర అంశాలను విన్నవించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి హబీబ్ భాషాతో మాట్లాడుతూ వైసిపి పార్టీని బలోపేతం చేయడం లోనూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లోనూ హబీబ్ ముందుంటాడని అలాగే ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావడంతో ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే పీలేరు అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా పాల్గొనాలని హబీబ్‌కు హితవు పలికారు.తమ రాజకీయ గురువు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డిల సహాయ సహకారాలతో పీలేరును అభివృద్ధి చేస్తామని తెలిపారు.హబీబ్‌తో పాటు 16వ వార్డు సభ్యులు అబిద్, వార్డుల సభ్యులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు మంత్రిని కలిశారు.

ఆటో కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్‌తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-పీలేరు:రాష్ట్ర వ్యాప్తంగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే విధంగా ఈనెల 14వ తేదీన జరుగుతున్న మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.డిసెంబర్ 9వ తేదిన కర్నూలు నగరంలో జరిగిన ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రాయ లసీమ జిల్లాల సదస్సులో సాంబశివ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రంగం రాష్ట్ర వ్యాపి తంగా పట్టణాలు, నగరాలు గ్రామ గ్రామాన విస్తరించిందని ఈ రంగంలో లక్షలాది మంది ఆటో కుటుంబాలు జీవిస్తున్నారని ఆటో రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు.ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్ల ఓట్లు దండుకుంటున్న పాలకులు ఆటో డ్రైవర్ల కుటుంబాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగ పడలేదన్నారు.అన్నమయ్య జిల్లాలో ఆటోలు కొనుగోలు చేయడానికి బ్యాంకుల ద్వారా షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని, పోలీసులు ఈ చలానాలు పేరుతో ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నడుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

లక్ష్మీ వృద్దాశ్రమానికి పురం రామ్మూర్తి దంపతులు రూ.5వేలు విరాళం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర బిసి సంఘం కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ దంపతుల మనవడు విష్ణు చక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా పీలేరు మండలంలోని కొత్తపేటలోని శ్రీ లక్ష్మీ వృద్దాశ్రమానికి అనాధలైన వృద్ధుల అన్నదానం కోసం రూ.5వేలు అందజేశారు.దాంతో పాటు అక్కడున్న వృద్ధులకు బ్రెడ్,చీనీ పళ్ళు,మిఠాయిలు అందజేశారు. వృద్ధాశ్రమం నడుపుతున్న లక్ష్మీ మాట్లాడుతూ అనాధలైన వృద్ధు లకు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. పురం రామ్మూర్తి మనవడు విష్ణు చక్రవర్తి చేత వృద్ధులకు బ్రెడ్, చీనీ పళ్ళు అందజేశారు.వారందరు కలిసి విష్ణు చక్రవర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ్మూర్తి రెడ్డెమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాబు తోనే భవిష్యత్తు యువతకు గ్యారంటీ



విశాలాంధ్ర-గుర్రంకొండ: పట్టణంలో తెలుగుదేశంగుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ఎంపీటీసీ ఏజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి శనివారం బూత్ 20,21 లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

వరి పంట పొలాలను పరిశీలించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-మదనపల్లి :ఇటీవల మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన నష్టపోయిన వరి పంటను టీడీపీ నేతలు పరిశీలించారు. రైతులకు మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉల్లగడ్డ ఏదో ఉల్లిగడ్డ ఏదో తేడా తెలియకుండా ఉందన్నారు. ఇటువంటి వారి ప్రభుత్వంలో రైతులు ఉండడం దౌర్భాగ్యం అని. రాష్ట్ర ముఖ్య మంత్రి కే వ్యవసాయం పైన అవగాహన లేదన్నారు. నిన్న తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన. ముఖ్య మంత్రి కనీసం కాలు అడుసులో కూడా పెట్టలేదన్నారు. ప్రతిపక్ష నేత బాపట్ల కు వస్తున్నాడు కాబట్టి ముఖ్యమంత్రిగా పరామర్శించకపోతే బాగుండదని మొక్కుబడి పర్యటన చేశారని ఎద్దేవా చేశారు. తుఫాన్ సమయంలో మంత్రి రోజా రీల్స్ వీడియోస్ చేస్తూ జబర్దస్త్ డాన్సులు చేస్తూ ప్రజలకు కనువిందు చేస్తున్నారన్నారు. ఆమె మంత్రిగా బాధ్యతలు పూర్తిగా విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో చేతికొచ్చిన పంటలో పూర్తిగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమలో వరి ఉద్యాన పంటలైన టమోటో, అరటి తదితర పంటలకు పూర్తిగా నష్టం జరిగిందని తెలిపారు. కోస్తా జిల్లాలలో మిరప, మినుము పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రాప్ఇన్సూరెన్స్ చేయకుండా రైతులను మోసగించిందన్నారు. కేవలం 16 మంది రైతులకు మాత్రమే ఇన్సూరెన్స్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందని ఈ విధంగా రైతులను మోసగించడం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందని పేర్కొన్నారు. గతంలో విశాఖలో హుద్ హుద్తుఫాను వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి కేవలం వారం రోజుల్లో విద్యుత్ నీటి సరఫరా చేసిన ఘనత ఉందన్నారు. విశాఖ తొందరగా తుఫాన్ ప్రభావంతో గట్టెక్కిందని ఈరోజు సరైన చర్యలు తీసుకోనందువలన నష్టం ఎక్కువగా ఉన్నదని గతంలోనే హెక్టార్కు రూ.20 వేలు నష్టపరిహారం ఇచ్చారని ఇప్పుడు పంట ఖర్చులు ఎక్కువయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యనిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి, రాజన్న, రెడ్డప్ప, సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

తెలుగు భాషా వైభవ పద్యకవిత్వాబ్ధి మురళీధర్ రాజు సన్మానం

విశాలాంధ్ర-పీలేరు:పలమనేరు సాయి గార్డెన్స్ లో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి 11వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సమితి అధ్యక్షులు పి.తులసీ నాథం నాయుడు అధ్యక్షతన జరిగిన సాహిత్య కవి సమ్మేళనంలో పీలేరులో తెలుగు భాష సమితిని ఏర్పాటు చేసి తెలుగు భాషకి సేవచేస్తున్నందున ఆయనని తెలుగు సేవా పురస్కార గ్రహీతగా ఎంపికచేశారు .అందులకు గాను వారి ఆహ్వానం మేరకు జలకనూరి మురళీధర్ రాజు ఈసమావేశంలో తెలుగు భాషా వైభవ పద్యకవిత్వా ,కవితలతో తన గళంతో తెలుగు భాషావైభవాన్ని అక్కడ వినిపించారు. ఈసందర్భంగా వీరి సాహిత్యాబ్ధి సేవా నిరతికి గాను ఆసభలో. తిరుపతి సాహితీ సమాఖ్య అధ్యక్షులు గార్లపాటి దామోదరం నాయుడు,అవధాని ఆముదాల మురళీ,కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రధానాచార్యులు జింకా లక్ష్మీ నారాయణ మరియు గాలి గుణశేఖర్ల చేతులమీదుగా శాలువా,పూలమాల, జ్ఞాపికతో సన్మానించబడి పురస్కారాన్ని అందుకొన్నారు.

కన్నెత్తి చూడని ఉద్యాన శాఖ అధికారులు

విశాలాంధ్ర-గుర్రంకొండ :మిచౌంగ్ తుఫాన్‌తో పడమటి ప్రాంత టమోటా రైతులు పరిస్థితి దయనీయంగా మరణంతో రైతులు లబోది మంటున్నారు .ఒక ఎకరా టమాటా సాగు చేయాలంటే రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు పెట్టుబడులు పెట్టాలి టమోటా ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు టమేటా సాగుకు కోట్ల పెట్టుబడును పంటపై పెట్టారు ఈ తరుణంలో వర్షాకాలంతో పంటను కాపాడుకున్నామనుకునే సమయంలో డిసెంబర్ ప్రారంభంలోనే తుఫాను ప్రభావం పంటపై భారీగా నష్టం కలిగించడంతో రైతుల ఆశలు నిరాశ్రయ్యాయి. ముఖ్యంగా సాహో బాహు ఈ రెండు రకాల టమేటా విత్తనాలు నాటిన రైతులం పొలాలలోనే టమాటాలు రాలిపోయిన దృశ్యాలు ఎటు చూసినా కనబడుతున్నాయి. రైతులు తీవ్ర నష్టాలలో కొట్టు మిట్టులాడుతుంటే ఉద్యాన శాఖ అధికారులు కన్నెత్తి చూడలేదనిరైతులు ఆవేదన చెందుతున్నారు.

టీడీపిని ఆదరించండి-ముస్లిం సోదరులతో నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించి బలోపేతం చేసి టిడిపిని గెలిపించాలని పీలేరులో ముస్లిం సోదరులతో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముచ్చటించారు. పీలేరులో టిడిపికి ఓటు బ్యాంక్ చెక్కుచెదరలేదని అందులో ముస్లింలు సంఖ్య అత్యధిక శాతం వుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపిని ఆదరించి తమ గెలుపుకు ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ప్రతి సమస్యకు నేనున్నానని ఆ సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించుటకు తాను ముందు ఉంటానని ఆయన ముస్లిం సోదరులకు, పీలేరు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.

మంత్రిని కలసిన పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని పీలేరు సర్పంచ్ జినత్ షఫీ కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాటలాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. పీలేరు అభివృద్ధి,సంక్షేమం పరంగా మరింత ముందుకు తీసుకెళ్లాలని, పట్టణ అభివృద్ధి నిధుల కోసం ఆయన దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈవిషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని,త్వరలోనే పీలేరు పంచాయతీ అభివృద్ధికి మరింత సహకరిస్తానని తెలిపారని జినత్ షఫీ తెలిపారు.

లారీ ఢీకొని అయ్యప్ప స్వామి భక్తుడు మృతి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు-రాయచోటి జాతీయ రహదారి. రాయల వారిపల్లి వద్ద లారీ ఢీకొని అయ్యప్ప స్వామి భక్తుడు మృతి చెందారు.మన్యం జిల్లా పార్వతీపురం కి చెందిన. ఏ.నారాయణ(60) ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళుతూ మార్గమధ్యం రాయలవారిపల్లి వద్ద బస్సు ఆపిరోడ్డు దాటుతుండగారాయచోటి వైపు నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో అయ్యప్ప స్వామి భక్తుడు అక్కడికక్కడే మృతి చెందాడు.

టీడీపీ అధికారంలోకి రాగానే 20లక్షల ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్ తయారీ హబ్ గా ఉమ్మడి చిత్తూరు జిల్లా

ఉద్యోగం, ఉపాధి లేక తప్పుదోవ పడుతున్న యువత

సాయిబాబాగుడిలోప్రత్యేక పూజలో టీడీపీ జాతీయ నేత నల్లారి

విశాలాంధ్ర-పీలేరు:పీలేరు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వచ్చే ఐదేళ్లలో నిరుద్యోగులు, యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెల 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పించడమే చంద్రబాబు లక్ష్యమని,తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.ఆయన పీలేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్,సాయిబాబా గుడి వీధి,ముత్తరాసువీధి, బీవీ రెడ్డినగర్,వేణుమహల్ వీధి,శంకరాపురం వీధుల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటా తిరిగి టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు.విద్యార్థినీ విద్యార్థులకు విద్యనందిస్తూ, యువతీ యువకుల సంక్షేమానికి పెద్దపీట వేసి భవిష్యత్తు నిర్మించడం కోసం టీడీపీ కసరత్తు చేస్తుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో ఇప్పటికే తెచ్చిన ఎన్నోఎలక్ట్రానిక్ పరిశ్రమలు పని చేస్తున్నాయని యువతకు దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎలక్ట్రానిక్ తయారీ హబ్ గా తీర్చిదిద్దాలని యువ గళం పాదయాత్రలో భాగంగా కడపలో నిర్వహించిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో యువనేత నారా లోకేష్ ప్రకటించినట్లు తెలిపారు.వైసిపి ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాలు,ఉపాధిలేక తప్పుదోవ పడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కళ్ళు ఉండి చూడలేని అసమర్థత ప్రభుత్వానికి గద్దెదింపాలని యువతకు పిలుపునిచ్చారు.పట్టణంలోని సాయిబాబా గుళ్లో కిషోర్ కుమార్ రెడ్డి పేరిట ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం,తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రూ.7 వేలకోట్లు వరద సాయం అందించాలి

-ప్రధాని మోదీకి డాక్టర్ కుంచం వినతి

విశాలాంధ్ర-పులివెందుల: మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్ర స్థాయిలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ కు వరద సాయం కింద తక్షణం రూ.7 వేల కోట్లు ఆర్థిక సాయం అందించాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి విన్నవించారు. ఆ మేరకు ప్రధాని మోదీ కి లేఖ రాసినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ కుంచం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తుఫాన్ అలజడి రేపిందన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలు అన్నదాతలను తీవ్ర నిరాశకు గురిచేశాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలను ప్రధాని మోదీ ఒక్కసారి వచ్చి చూస్తే రైతుల కష్టాలు కన్నీళ్లు అర్థమవుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.7 వేల కోట్లు పంట నష్టం జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతాంగాన్ని ఆదుకునే దిశగా తక్షణం రూ.7 వేల కోట్లు ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.

త్యాగానికి ప్రతిరూపం సోనియమ్మ: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ త్యాగానికి ప్రతిరూపమని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి కొనియాడారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్‌థెరిసా ఆశ్రమంలో ఆశ్రమవాసులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తులసి రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఉత్తన్న, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, బద్రి, నామ వినయ్, బాణం సుబ్బరాయుడు, ఆరు షేర్ల సుబ్బరాయుడు, రాఘవయ్య, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

పలు నిర్మాణాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

మండల అధ్యక్షురాలు సావిత్రి, వైకాపా నేత చెన్నకేశవ రెడ్డి

విశాలాంధ్ర -మైలవరం : జమ్మలమడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి దాదాపు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన పలు నిర్మాణాలను ప్రారంభిస్తారని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, వైకాపా నేత చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం విలేఖరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు మండలంలోని పెద్దకొమ్మెర్ల గ్రామంలో 43 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయము, 24 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, 21 లక్షల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, 12.50 లక్షల రూపాయలతో అంగన్వాడీ సెంటర్, 7.50 లక్షల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్, 70 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మరియు గ్రావెల్ రోడ్లు, 14 లక్షల రూపాయలతో నాడు నేడు కింద స్కూల్అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం ఉంటుందని కావున గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీ అభిమానులు తప్పకుండ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

గర్భవతులకు అన్నదానం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధి లోని రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి లో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎం పి హెచ్ ఈఓ వీరనారాయణ గర్భవతులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి నెల పరీక్షల తనిఖీలో భాగంగా వైద్యాధికారి శేఖర్ రెడ్డి గర్భ వతులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి స్కానింగ్‌కు రిఫర్ చేశారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ప్రతి నెల గర్భవతులు పరీక్షలు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నరేష్ ఎంపిహెచ్ఎస్ ఎల్లమ్మ ఆరోగ్య కార్యకర్తలు ఆశ లింక్ వర్కర్లు పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఆవేశంలో గొడవలు పడి కేసులు పెట్టుకుని కోర్టుకు వెళ్లి ఇబ్బందులు పడకూడదని రాజీ మార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లె మండల్ లీగల్ అథారిటీ కమిటీ చైర్మన్ లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టు జడ్జి పై జున్నీసా పేర్కొన్నారు. జాతీయ లోకాదలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం లక్కిరెడ్డిపల్లి కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కక్ష దారులు గొడవలకు పాల్పడకుండా సమస్య రాజీగా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి ,చెన్న కృష్ణయ్య ,బాలాజీ రెడ్డి , సీఐ జీవన గంగనాద బాబు, ఎస్ఐలు మల్లికార్జున్ రెడ్డి, వినోద్ కుమార్ ,కొండారెడ్డి కక్ష దారులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

విలేజ్ డైరీ ఫాం ప్రారంభోత్సవంలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,రాష్ట్ర టూరిజం డైరెక్టర్ అజంతా రాణిలు పేర్కొన్నారు. శనివారం మండలం కేంద్రానికి సమీపంలోని చెన్నంశెట్టిపల్లె గ్రామానికి చెందిన పసుపులేటి నగేష్ విలేజ్ డైరీ ఫామ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రపురెడ్డి అజయ్ రెడ్డి,బండన్నస్వామిలు హాజరై వారు మాట్లాడుతూ విలేజ్ డైరీ ఫామ్ మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని నాణ్యమైన, స్వచ్ఛమైన పాలను ప్రజలకు అందించాలని సూచించారు. అలాగే యువత స్వచ్ఛందంగా స్వయం ఉపాధి ప్రభుత్వ సహకారంతో చిన్న పరిశ్రమల నుండి పరిశ్రమలు నెలకొల్పి పదిమందికి ఉపాధి కల్పించే విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధ నాయక్, రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ వై అజంతమ్మ,వైయస్సార్సిపి పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి వై ఆరంరెడ్డి బండన్న ఆశ్రమ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి మండల జనసేన పార్టీ వీర మహిళ రెడ్డిరాణి, యర్రవారిపాలెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, చిన్నంశెట్టి.రామచంద్రయ్య, రామాంజులు, వెంకటరమణ, తోట రవీంద్ర,చిన్నంశెట్టిపల్లె గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిహ్నాలు టిడిపి, జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ, జనసేనపార్టీ లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చిహ్నాలు అని టిడిపి క్లస్టర్ ఇంఛార్జి యర్రగుండ్ల జయప్రకాష్,పట్టణ అధ్యక్షులు పోకల మణి, జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, పగడాల వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం కోడూరు టౌన్ లోని అంకమ్మ నగర్ లో జరిగిన బాబు ష్యూరిటి భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. అడుగడుగునా బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీలు కలయిక తో వైసిపి డీలా పడ్డారు,వారి గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయన్నారు. 2024 ఎన్నికలలో ఆరాచక వైసిపి ప్రభుత్వానికి సమాధి కట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నార న్నారు. ఉమ్మడి అభ్యర్థికి తిరుగులేని మెజార్టీ వస్తుందన్నారు. పూర్వవైభవం తీసుకువస్తామని శబధం చేశారు. ఇక వైసిపి ఆటలు సాగవు అని హెచ్చరించారు. అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతు తులకు గురి చేస్తున్నారని ఇది రాక్షస పాలన కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నేతలు తుపాకులైతే జనసైనికులు తూటాలు అని అన్నారు. నీతికి, అవినీతికి మధ్య యుద్ధమే అని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ను పరిపాలించే అర్హత వైసిపి కోల్పోయింద న్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు వరికూటి నాగరాజు, రాగిపాటి విజయ్, కైలసాని శ్రీనివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమర లింగేశ్వరుని సన్నిధిలో ఇరుముళ్ళు

విశాలాంధ్ర-సిద్దవటం : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మాధవరం తదితం ప్రాంతాలలో వున్న భక్తులు నెలరోజులపాటు నిష్టతో శివ మాలలు ధరించి పూజలు నిర్వహించారు. కార్తీకమాసం ముగుస్తున్న సందర్భంగా శనివారం తెల్లవారుజామున సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలో వెలసి శ్రీ మంగళగిరి సమేత అమరలింగేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఇరుముళ్ళు కట్టుకుని దీక్షను విరమించడానికి శ్రీశైలం బయలుదేరి వెళ్ళారు.

వైభవంగా శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర - సుండుపల్లి : స్థానిక విరూపాక్ష చెన్నకేశవ శివాలయంలో వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశిన తిరుమల పాదయాత్రకు వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించు కోవడం ఆనవాయితీగా జరుగుతుంది. అందులో భాగంగానే స్థానిక విరూపాక్షాలయంలో శ్రీనివాసులు కళ్యాణం నిర్వహిస్తా రూ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీనివాసుని కళ్యాణం వేద పండితులచే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా వేసిన పందిరిలో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామిని ఆశీసులు చేసి కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కళ్యాణం నిర్వహించేందుకు డాక్టర్ శరత్ గిరి రెడ్డి ఆర్థిక సాయం అందించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.

కేసుల పరిష్కారంకు లోక్ అదాలత్‌లో సులభతరం:జడ్జ్ కె.లత

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జూనియర్ సివిల్ జడ్జ్ కె.లత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడదగిన కేసుల పరిష్కారం లోక్ అదాలత్ నందు సులభతరమని, కక్షి దారులు లోక్ అదాలత్‌ను వినియోగిం చుకోవాలని సూచించారు. ఈ అదాలత్ నందు 625 కేసులకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలియజేశారు. సివిల్ కేసుల్లో 21,16,308/- రూపాయిలు, క్రిమినల్ కేసులు 87,200/- రూపాయలు ఫిర్యాదారులకు అందజే యడం జరిగిందని తెలిపారు. పి ఎల్ సి కేసులలో 1,87,500/- రూపాయలు, బ్యాంక్ పిఎల్‌సి లలో 1,50,000/- రూపాయలు లబ్ధిదా రులకు లాభం చేకూరినట్లు తెలిపారు. ఇతర క్రిమినల్ కేసుల్లో 2,31,500/- రూపాయిలను గవర్నమెంట్ ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ లోక్ అదాలత్ నందు మొత్తం 34,07,308/- రూపాయలు పరిష్కారం చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద లూరు ఏపిపి ఉమారాణి, రాజంపేట ఏపిపి రెహనా రసూల్, బార్ అసోసి యేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, ఏజిపి షమీవుల్లా ఖాన్, మాజీ ఏజిపి మహమ్మద్ అలీ, న్యాయవాదులు హస్తవరం ఆనంద్ కుమార్, సుబ్బ రామయ్య, మీనా, మోహన్ , మహమ్మద్ అలీ, పిఎన్ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక

సాధికారిక బస్సు యాత్ర విజయవంతం చేయండి

ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజిక సాధికారిక బస్సు యాత్ర కడప జిల్లా, కమలా పురం నియోజకవర్గం ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాల్గవ విడత జరుగబోతుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మన జగనన్న ప్రభుత్వం ఎస్సి,ఎస్టీ, బిసిలకు పెద్ద పీట వేసిందన్నారు.గత ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ,బిసి లపై సవతితల్లిప్రేమచూపు తోందన్నారు.వాటిని వివరించేందు కు సాధికారిక యాత్ర జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్, వైఎస్ఆర్సిపి బిసి నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, వైఎస్ఆర్సిపి ఎంపీపీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్ర పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు వైఎస్ఆర్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు. సిహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కమలాపురం శాసనసభ్యులు పోచిమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిచే పోచిమరెడ్డి నరేన్ రామాంజనేయుల రెడ్డి చేత సామాజిక సాధికార బస్సు యాత్ర పోస్టర్ విడుదల చేశారు. వైఎస్ఆర్ జిల్లా కమలాపురం నియోజకవర్గం సామాజిక సాధికార బస్సుయాత్రక రండి తరలి రండి కమలాపురం ఎమ్మెల్యే పోచమ్మ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సారథ్యంలో చెన్నూరు కొండపేట బ్రిడ్జి దగ్గర సామాజిక సాధికార బస్సు యాత్రకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు.. పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్యాంసన్. సునీల్. (జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బియ్యాల లారెన్స్) జ్యోతి లక్ష్మీనారాయణ, అనిల్, రాహుల్, వంశి, అరుణ్, రాఘవ, ప్రవీణ్, విగ్నేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని హరూన్ గ్రూప్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్బి అహ్మద్బాషా అన్నారు.అంతర్జాతీయ మానవహక్కులదినోత్సవాన్ని పురస్కరిం చుకొని షా సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక గోల్డెన్ సంఘం ఫంక్షన్ హాలులో సామాజిక సేవలందించిన పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు పొందుపరిచారని, ఎక్కడైతే మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందో అక్కడ ఈ సంస్థ సభ్యులు సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీస్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సలహాదారు ముఫ్తీ సయ్యద్ మహమ్మద్ అలీ బాగ్దాది, ఏపీ స్టేట్ మైనార్టీస్ కమిషన్ సభ్యులు ఎస్.హిదాయతుల్లా, వైఎస్సార్సీపీ నాయకుడు బసవరాజు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు.

జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నాం..!

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వ సభ్య సమావేశం: జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ కృషి ఫలితంగా వైఎస్ఆర్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని చెప్పడానికి గర్విస్తున్నామని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, కమలాపురం, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఆర్టీసీ చైర్మన్ ఈ. మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళు తున్నామన్నారు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లాలో శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని కోరారు. ఇప్పటి వరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల బిల్లులను ప్రణాళిక ప్రకారం క్లియర్ చేయడం జరుగుతోందని, ఇంకనూ ఏవైనా పెండింగ్ ఉంటే.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళతామన్నారు. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో అధికారులతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యంతో పనిచేయాలన్నారు. అనంతరం.. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా తీసుకుని పరిష్కారం చూపాలన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసిలు లేవనెత్తిన పలు అంశాలకు జేసీ విపులంగా వివరించారు. జిల్లా.అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అనంతరం అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించారు.పలువురు ఎంపిటిసిలు, జెడ్పిటిసీ సభ్యులు లేవనెత్తిన అనేక అంశాల పైన సుదీర్ఘంగా సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తోపాటు పలువురు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కరువు మండలాలను ఎంపిక చేసే విషయంలో ఈ విధమైన ప్రమాణికాల ఆధారంగా.. సర్వే చేపట్టారో.. వివరించాలని కోరడంతో.. జిల్లా వ్యవసాయ శాఖాధికారి క్షుణ్ణంగా వివరించారు. కాజీపేట మండలంలో వ్యవసాయ విస్తారణాధికారులు, వ్యవసాయ సహాయకుల కొరత ఉందని... ఇతర మండలాల నుండి డిప్యుటేషన్ పై అయినా నియమించాలని కోరడంతో జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ.. జనవరి 5 వరకు అధికారులకు బిఎల్వోల విధుల్లో ఉన్నందున అంతవరకు ఎవరినీ కేటాయించలేమన్నారు. బి.కోడూరు మండలంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి... పీహెచ్సిల పరిధిలో నే స్టాఫ్ క్వారటర్స్ కట్టించాలని కోరడంతో 24 గంటలు అక్కడే నివాసం ఉండేలా చర్యలు తీసుకోగలిగితే.. ప్రపోజల్ పెడతామన్నారు. ఇంకా పలువురు జెడ్పిటీసిలు స్థానికంగా ఉన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.

తీర్మానం..

వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పూర్తి ఇన్సూరెన్స్ కవరేజీ ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలని.. ప్రతిపాదిస్తూ సభముఖంగా ఏకగ్రీవ తీర్మానాలు చేయడం జరిగిందని జెడ్పి చైర్మన్ సర్వ సభ్య సమావేశంలో పేర్కొన్నారు. సమావేశంలో అజెండాలో అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిస్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు.గత జెడ్పి సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబందించిన అక్షన్ టేకన్ రిపోర్ట్ ను జెడ్పి చైర్మన్ సభాముఖంగా చదివి వినిపించారు.

మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం సింగపూర్ లైన్ లోనే పదిమంది మహిళలు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం మహిళల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికే అనేక మార్లు మహిళల మీద హత్యలు అత్యాచారాలు జరుగుతున్న నియంత్రించాల్సినటువంటి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడంతో అనేక సంఘటనలు పునావర్తనవుతున్నాయని చట్టాలు ఎన్ని ఉన్న పాలకులు వాటినములు పరచడంలో చిత్తశుద్ధితో వివరించడం లేదన్నారు మహిళల హక్కుల కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సంఘాన్ని నిర్మాణం కోసం పెద్ద సంఖ్యలో మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అరుణ, పట్టణ నాయకురాలు ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామ ఉత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్రంలోని పరిధిలోనే అయ్యప్ప స్వామి భక్తుబృందం గ్రామ ఉత్సవం అంగరంగ వైభవంగా హరిహరినగర్ నుండి అయ్యప్ప నగర్ వరకు వైభవంగా నిర్వహించారు. మేళ తాళాలు కోలాటాలు చెక్కభజనలు భక్తులను ఆకంటకుండే విధంగా మహిళలతో ప్రత్యేక జ్యోతులు అడుగడుగున అయ్యప్ప స్వామికి భక్తులు భక్తిశ్రద్ధలతో హారతులు కల్పించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు మహిళలు పాల్గొన్నారు.

నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి:జనసేన

విశాలాంధ్ర -రాజంపేట: మిచౌంగ్ తుఫాన్ వలన నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు యల్లటూరి శ్రీనివాసరాజు అన్నారు. శనివారం రాజంపేట మండల కేంద్రంలోని శేషమాంబా పురం పంచాయితీ బాలిరెడ్డి పల్లె లో మిచౌంగ్ తుఫాన్ కారణంగా నేలకొరిగిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయానికి ఏకధాటిగా కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంటితుడుపు చర్యలు కాకుండా నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరహారం చెల్లించాలన్నారు. రైతుల పక్షాన జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ప్రభుత్వం తక్షణమే ఆదుకో వాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రెండు లక్షలు నష్ట పరి హారం చెల్లించాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వం దెబ్బతిన్న పంట వివరాలను నమోదు చేసి పంటల భీమా పెట్టుబడి రాయితీ పరిహారాన్ని ఎస్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం చెల్లించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు జి.నరసింహ రాజు,రాజేష్ వర్మ, పి శ్రీను, సుబ్రహ్మణ్యం రాజు, రవీంద్ర ,వెంకట రామ రాజు, సుబ్బలక్ష్మమ్మ,రామ చంద్రయ్య, శ్రీను,సుబ్బరామ రాజు, జి.నారాయణ, రాజంపేట జనసేన నాయకులు మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ఆకుల చలపతి, పివిఆర్ కుమార్, చిట్టే భాస్కర్, మౌలా పాల్గొన్నారు.